క్లుప్తంగా

రైతుల సంక్షేమానికే ప్రాధాన్యం : ఎమ్మెల్యే


నీరు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి.సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లాలోని మధ్యతరహ ప్రాజెక్టు నల్లవాగు నుంచి సాగు నీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో కాల్వల్లో పూడిక తీయలేదని ఆరోపించారు. ఖానాపూర్(కె) వరకు నీరు తరలించి చెరువులు నింపుకున్నారని ధ్వజమెత్తారు. కాల్వల్లో అడ్డుకట్టలు వేసి చివరి ఆయకట్టు రైతులకు అన్యాయం చేశారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. చివరి ఆయకట్టు రైతులకు నీరు అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ పవన్‌కుమార్, మాజీ సీడీసీ చైర్మన్ నర్సింహరెడ్డి, నాయకులు యాదవరెడ్డి, కృష్ణ మూర్తి, మోహన్‌రెడ్డి, తుకరాం, జితేందర్‌రెడ్డి, జయరాజ్ పాల్గొన్నారు.

మట్టి గణపతే మహా గణపతి

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి


వినాయకులు పంపిణీ చేస్తున్న నిర్మలారెడ్డి

సంగారెడ్డి: మట్టి గణపతే మహా గణపతి అన్న నినాదంతో వాసవీ మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సంగారెడ్డిలో ఐదు వేల మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మట్టి గణపతిని పూజిస్తే మోక్షం లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, సబ్‌కలెక్టర్ ఉమా హారతి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తోపాజి అనంతకిషన్, ప్రధాన కార్యదర్శి పుల్లూరి ప్రకాష్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం పరిశ్రమ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమలో పనిచేసే కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, డ్రెస్సు, షూస్ క్యాంటీన్ సౌకర్యం ఉచితంగా కల్పించాలన్నారు. మహిళా కార్మికులకు సరైన మూత్రశాలలు లేవన్నారు. ఫ్యాక్టరీస్ యాక్ట్ చట్ట ప్రకారం పది మందికి ఒక బాత్రూమ్ ఉండాలన్నా నిబంధనను పరిశ్రమ యజమాన్యం తక్షణమే అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశం, శ్రీనివాస్, పాండురంగం, రవికుమార్, ప్రసాద్, జావిద్, దశరథ్, శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

భూబాధితులకు న్యాయం చేయండి


మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారం జంగంపేట భూబాధితులకు న్యాయం చేయాలని మండల బీజేపీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అసైన్డ్ భూములను గత బీఆర్ఎస్ ప్రభుత్వం హెచ్ఎండీఏ పేరిట స్వాధీనం చేసుకుంది. ఎకరానికి 600 గజాల చొప్పున రైతులకు పట్టాలు అందజేసింది. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా పొజిషన్ చూపకుండా పట్టాలు అందజేసి రైతులను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వమైన రైతులకు న్యాయం చేయాలని తహసీల్దార్ దేవదాసుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని టేకూర్ గ్రామంలో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను హద్నూర్ పోలీసులు అరెస్టు చేశారు. పేకాట ఆడుతున్న విషయం తెలుసుకున్న ఎస్ఐ సుజిత్ తన సిబ్బందితో కలసి దాడి చేసి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.5,745, పేకాట ముక్కలు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు.

కమీషన్‌పై రేషన్ డీలర్ల ధర్నా

- ఐదు నెలలుగా చెల్లించని వైనం
- ప్రభుత్వం హామీని నెరవేర్చాలని వినతి
- ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డీలర్ల సంఘం నాయకులు

హత్నూర(సంగారెడ్డి): ప్రభుత్వం వెంటనే రేషన్ డీలర్లకు రావాల్సిన ఐదు నెలల కమీషన్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రేషన్‌డీలర్లు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ.. ప్రభుత్వం గత ఐదు నెలల నుంచి రేషన్ డీలర్లకు కమీషన్ డబ్బులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందుల గురవుతున్నామని వాపోయారు. హమాలీలు, కరెంటు బిల్లులు రేషన్ దుకాణం రెంటు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ పర్వీన్ షేక్‌కు వినతి పత్రం అందజేశారు.

డీలర్ల సమస్యలు పరిష్కరించండి

కంది(సంగారెడ్డి): రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కంది మండల రేషన్ డీలర్ల సంక్షేమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు ఐలాల శంకరయ్య, రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కంది మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేశారు.

కమీషన్ చెల్లించాలని వినతి

రాయికోడ్(అందోల్): ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కమీషన్ డబ్బు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రేషన్‌డీలర్లు తహసీల్దార్ ఆశాజ్యోతికి వినతిపత్రం అందజేశారు. ప్రతి కమీషన్ చెల్లించి డీలర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

బకాయిలు చెల్లించాలి

వట్‌పల్లి(అందోల్): రేషన్ డీలర్లకు బకాయిలు పడ్డ ఐదు నెలల కమీషన్ డబ్బులను విడుదల చేయాలని కోరుతూ రేషన్‌డీలర్లు సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ రాహుల్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. ఐదు నెలల నుంచి డీలర్లకు ప్రభుత్వం కమీషన్ డబ్బులు చెల్లించకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు.

నెలనెల ఇవ్వాలి..

న్యాల్‌కల్(జహీరాబాద్): తమకు రావాల్సిన కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రేషన్ డీలర్లు సోమవారం తహసీల్దార్ ప్రభులుకు వినతి పత్రం అందజేశారు. వివిధ గ్రామాల నుంచి తరలి వచ్చిన డీలర్లు ఉదయం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు.

ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాం..

జహీరాబాద్: రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రావాల్సిన కమీషన్ డబ్బులు విడుదల చేయాలని సోమవారం నియోజకవర్గంలోని డీలర్లు ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యం ఒకేసారి పంపిణీ చేశామన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు రేషన్‌షాపులు తెరిచి ఇచ్చినట్లు పేర్కొన్నారు. తమ ఇబ్బందులను గుర్తించి కమీషన్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా నాయకులు సద్రుద్దిన్‌గౌరి, జి.విజేందర్‌రెడ్డి, జమీల్ అహ్మద్, అంజయ్య, అరవింద్‌రెడ్డి, తుకారాం పాల్గొన్నారు.


వినతిపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

ప్రజల కోరిక మేరకు అభివృద్ధి

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజల కోరిక మేరకు, ప్రణాళికబద్ధంగా నిధులను కేటాయిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు మహానగరాన్ని తలపించే విధంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ రాములుగౌడ్, తెల్లాపూర్ సొసైటీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లికి పూజలు

పటాన్‌చెరు: డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ నిర్వాహకులు సన్మానించారు.

ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటకిషన్

పటాన్‌చెరు టౌన్: ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా వెంకటకిషన్‌రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న శ్రీహరి జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా అక్కడ నుంచి వెంకటకిషన్ రావు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

బేటి బాచావో.. బేటి పడావోపై అవగాహన


మాట్లాడుతున్న పల్లవి

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బేటి బచావో..బేటి పడావోపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం అధికారిణి పల్లవి హాజరై మాట్లాడారు. అవగాహన కార్యక్రమంలో పోక్సో, నిర్భయ చట్టాలు, సైబర్ నేరాలు, నేరాల నివారణ, భద్రతా చర్యలు తదితర విషయాలపై నిపుణులు వివరించారు. మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ. అస్లాం, ఐసీడీఎస్ సీడీపీఓ అంజమ్మ, మెప్మా టీఎంసీ బసంత్‌రెడ్డి, డాక్టర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

పటాన్‌చెరు టౌన్: విద్యుత్ సరఫరా మంగళవారం ఉ. 10 గంటల నుంచి 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐనోల్, ఇంద్రేశం, పెద్ద కంజర్ల, చిన్న కంజర్లలో విద్యుత్ నిలిచిపోనుందని పేర్కొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఉర్సు

మంత్రి దామోదర రాజనర్సింహ


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న మంత్రి దామోదర

వట్‌పల్లి(అందోల్): హజ్రత్ సోఫీ, షాహ మహమ్మద్ హుస్సేన్ ఖుత్తారి ఉల్ ఖాద్రి ఉత్సవాలకు ఎంతో ప్రాధాన్యం ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. సోమవారం అందోల్‌లోని అన్నాసాగర్‌లో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో మంత్రి పాల్గొని దర్గాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి దర్గాలోని గంధాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అన్నాసాగర్ దర్గాను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మంత్రి దర్గా పీఠాధిపతి హజ్రత్ ఖలీల్ ఆశీస్సులు తీసుకున్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం.జగన్మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

ఏఓ చైతన్య

పుల్‌కల్(అందోల్): రాయితీపై వ్యవసాయపరికరాల కోసం దరఖాస్తు చేసుకోవాలని పుల్‌కల్ ఏఓ చైతన్య తెలిపారు. హ్యాండ్ స్ప్రేయర్లు-172, రోటరేటర్- 09, సీడ్ కమ్-02, డిస్కు హ్యారోమీటర్, కల్టివేటర్, ఎంబీప్లవ్, కేజ్‌వీల్-14, బ్రష్‌కట్టర్-06, పవర్ స్ప్రేయర్-23, పవర్ వీడర్-02, పవర్ టిల్లర్-06, స్ట్రా బెల్స్-03, బండ్‌ఫార్మర్-01 పరికరాలు రాయితీపై పంపిణీ చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆమె తెలిపారు. రైతులు పట్టాదారు పుస్తకం, ఆధార్‌కార్డు, ట్రాక్టర్‌ను సంబంధించిన పరికరాల కోసం ఆర్సీ, బ్యాంక్ పాసుపుస్తకం జత చేసి ఈ నెల 30లోపు ఏఓ కార్యాలయంలో అందజేయాలి.

సమస్యల పరిష్కరించాలని నిరసన

జహీరాబాద్‌టౌన్: మండలంలో నెలకున్న సమస్యలను పరిష్కరించాలని సోమవారం మొగుడంపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథ్ మాట్లాడుతూ.. మౌలిక వసతులు లేక మండలంలోని పలు గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వాపోయారు. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైందని, కనీసం వీధిదీపాలు కూడా ఏర్పాటు చేయడం లేదన్నారు. రోడ్లు పాడైన మరమ్మతులు చేపట్టడంలేదని ఆరోపించారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

సీఈఓ జానకిరెడ్డి


మట్టి గణపతిని అందిస్తున్న ఉద్యోగులు

సంగారెడ్డి: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ పంచాయతీరాజ్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాహుల్ మాట్లాడుతూ.. మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజలు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది నర్సింలు, రవి, తదితరులు పాల్గొన్నారు.

యూరియా కోసం ఎగబడ్డ రైతులు


కంది: యూరియా కోసం వచ్చిన రైతులు

కంది(సంగారెడ్డి): కంది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యూరియా విక్రయ కేంద్రానికి రైతులు ఎగబడ్డారు. సోమవారం యూరియా వచ్చిందన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. దీంతో విక్రయ కేంద్రం వద్ద కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఒక్కొక్కరికి రెండు బస్తాలు చొప్పునా యూరియాను అందజేశారు. రైతులు మండలంలోని బేగంపేట కాశీపూర్ షాపుల్లో యూరియా కొనుగోలు చేయవచ్చని సూచించారు. సంగారెడ్డి మండలంలోని ఇస్మాయిల్ ఖాన్ పేట, పీఏసీఎస్ విక్రయ కేంద్రం వద్ద యూరియా రైతులకు అందుబాటులో ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో కంది పీఏసీఎస్ సీఈఓ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు

కొనసాగుతున్న ఎరువుల పంపిణీ

న్యాల్‌కల్(జహీరాబాద్): న్యాల్‌కల్‌లో ఎరువుల పంపిణీ కొనసాగుతోంది. సోమవారం న్యాల్‌కల్‌లోని పీఏసీఎస్‌కు 220 బస్తాలు, డీసీఎంఎస్‌కు 220 యురియా బస్తాలు వచ్చాయి. వాటిని మండల వ్యవసాయ శాఖ అధికారి అభినాష్ వర్మ, ఏఈఓలు, పీఏసీఎస్ సిబ్బంది సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఎరువులు వచ్చిన విషయం తెలుసుకున్న ఆయా గ్రామాల రైతులు పట్టాపాస్ పుస్తకాలతో పంపిణీ కేంద్రాలకు వచ్చి ఎరువులను తీసుకెళ్లారు.

పక్కదారి పడుతున్న యూరియా

హత్నూర(సంగారెడ్డి): చిన్న, సన్నకారు రైతులకు యూరియా సరఫరా చేయకుండా పక్కదారి పట్టిస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నల్లుల మొగులయ్య డిమాండ్ చేశారు. సోమవారం హత్నూరలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.266 యూరియా బస్తా విక్రయించాల్సి ఉండగా అదనంగా రూ.20 తీసుకుని రూ.280లు రైతుల వద్ద వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. బడా నాయకులకు పెద్ద రైతులకు యూరియాను సరఫరా చేస్తూ సన్నచిన్నకారు రైతులకు యూరియా ఇవ్వడం లేదని ఆరోపించారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రసాద్, ఎల్లయ్య, సుందరయ్య, దుర్గదాస్, నాయకులు శాంతయ్య పాల్గొన్నారు.

ఈ-పాస్ మిషన్ ద్వారా ఎరువులు అమ్మాలి


స్టాక్ నిల్వ పరిశీలిస్తున్న ఏఓ, ఎస్సై, తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్): ఎరువులతో పాటు విత్తనాలు ఈపాస్ మిషన్ ద్వారా రైతులకు అమ్మాలని టాస్క్‌ఫోర్స్ బృందం మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్, ఎస్సై క్రాంతికుమార్ పాటిల్ సూచించారు. సోమవారం ఝరాసంగంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుకాణాలలో తప్పనిసరిగా స్టాక్‌కు సంబంధించిన బోర్డుపై వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. అధిక ధరలకు అమ్మితే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరువులు అందించాలన్నారు.

జహీరాబాద్ రాష్ట్రంలోనే ఆదర్శం


సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సైదానాయక్

జహీరాబాద్ టౌన్: మతసామరస్యంలో జహీరాబాద్ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తుందని పలువురు మత పెద్దలు అభిప్రాయపడ్డారు. సోమవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. డీఎస్పీ సైదానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతపెద్దలు, రాజకీయ నాయకులు మాట్లాడారు. ఇక్కడి ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈసారి వరుసగా వినాయక నిమజ్జనం, మిలాదున్ నబీ పండగలు వచ్చినందున శాంతియుత వాతావరణంలో జరుపుకుంటామని పోలీసులకు భరోసా ఇచ్చారు. డీఎస్పీ సైదానాయక్ మాట్లాడుతూ కలిసి మెలసి పండగలను జరుకునే సంప్రదాయ కొనసాగించాలన్నారు. సమావేశంలో జహీరాబాద్ టౌన్ సీఐ,శివలింగం, ఎస్ఐ,వినయ్‌కుమార్, తహసీల్దార్ దశరథ్, చిరాగ్‌పల్లి ఎస్ఐ, రాజేందర్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

పటాన్‌చెరు టౌన్: వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పటాన్‌చెరు డీఎస్పీ ప్రభాకర్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు ప్రజాప్రతినిధులతో కలిసి పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డిలు మాట్లాడుతూ.. సబ్ డివిజన్ పరిధిలోని ఏడు పోలీస్‌స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పర్మిషన్ తీసుకోవాలన్నారు. విద్యుత్ శాఖ నుంచి కూడా పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు.

సంక్షిప్త వార్తలు

◆ **ప్రజావాణిలో ఫిర్యాదులు**

మునిపల్లి(అందోల్): తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన పలువురు ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ గంగాభవాని తెలిపారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

◆ **జనావాసాల మధ్య కొండముచ్చు..**


కొండముచ్చుకు పళ్లు తినిపిస్తున్న ఏపీఓ

హత్నూర(సంగారెడ్డి): హత్నూర మండలం దౌల్తాబాద్ బస్టాండ్ సమీపంలో సోమవారం సాయంత్రం జనాల మధ్య కొండముచ్చు.. నీరసంగా కూర్చోవడం చూసి ఏపీఓ ప్రవీణ్‌కుమార్ అరటి పండ్లు తినిపించాడు. అయినా అక్కడే కూర్చుని ఉండడంతో ప్రజలు గుమ్మిగూడారు. కొండముచ్చును చూస్తే కోతులు, ప్రజలు భయపడి పరుగులు తీస్తారు. కానీ అందుకు భిన్నంగా ఈ కొండముచ్చు జనావాసాల మధ్యలో కూర్చొని ఉండడంతో ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు.

◆ **డ్రంకెన్ డ్రైవ్‌లో ఒకరికి జైలు**

సంగారెడ్డి క్రైమ్: డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు సంగారెడ్డి జిల్లా న్యాయస్థానం జైలు శిక్ష, జరిమానా విధించిన సంఘటన పట్టణ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ రామకృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం అర్ధరాత్రి పట్టణంలోని పాత బస్టాండ్, పోతిరెడ్డి పల్లి చౌరస్తా, బైపాస్‌లోని గుర్రపు బొమ్మ వద్ద నిర్వహించిన తనిఖీల్లో 13మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని సోమవారం న్యాయస్థానంలో హాజరుపరచగా జిల్లా అదనపు న్యాయమూర్తి షేకీల్ అహ్మద్ సిద్దిఖీ ఒకరికి రెండు రోజుల జైలు శిక్ష, మిగతా ముగ్గురికి రూ. 2000, ఆరుగురికి రూ. 1500, మరో ముగ్గురికి రూ.1000, చొప్పున జరిమాన విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

◆ **కేతకీ హుండీ ఆదాయం లెక్కింపు**

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర హుండీ ఆదాయాన్ని లెక్కించారు. శ్రావణమాసం పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు సమర్పించిన కనుకలను సోమవారం ఆలయ ఆవరణలో లెక్కించారు. 32 రోజులకు రూ. 34, 80,120ల ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో పాలక మండలి చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, పర్యవేక్షకులు రంగారావు, ఈఓ శివరుద్రప్ప, ఎస్సైలు క్రాంతికుమార్ పాటిల్, నారాయణ, పాలకమండలి సభ్యులు నవాజ్ రెడ్డి, మల్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

◆ **గణేష్ నిమజ్జన ఘాట్ శుద్ధి**


కుంటను శుభ్రం చేస్తున్న సిబ్బంది

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని మాధవని కుంటలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని సోమవారం కమిషనర్ కిషన్ ఆదేశాల మేరకు శుభ్రం చేశారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం ఘాట్ ను శుభ్రపరచినట్లు తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

◆ **ఉపాధ్యాయ వృత్తి గౌరవమైంది..**

కల్హేర్(నారాయణఖేడ్): సమాజంలోఉపాధ్యాయ వృత్తి గౌరవమైందని టీఎస్‌పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మార్డి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు నాగనాథ్ ఉద్యోగ విరమణ సభ నిర్వహించారు. నాగనాథ్ దంపతులను సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, పీఆర్టీయూ నాయకులు రాంమోహన్‌రావు, గుండు గోవర్ధన్, వంశీకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

◆ **భక్తిశ్రద్ధలతో సంకీర్తనలు**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని రేజింతల్ గ్రామంలోని శివాలయంలో నెల రోజులుగా నిర్వహించిన శ్రావణమాస భజన, సంకీర్తనలు సోమవారం ఘనంగా ముగిశాయి. ఉదయం స్వామి వారికి సమూహిక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. అనంతరం మహిళలు కలశాలతో భజనలు, సంకీర్తనలు చేసుకుంటూ గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

◆ **ప్రీప్రైమరీ విద్య బలోపేతానికి కృషి**


ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభిస్తున్న డీఈఓ

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): ప్రీప్రైమరీ విద్య బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని డీఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం మండలంలోని వెల్టూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష పథకం కింద ఈ విద్యా సంవత్సరం నుంచి జిల్లాలో 89 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులను ప్రారంభించామన్నారు. కొత్తగా మంజూరైన ప్రీప్రైమరీ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ శంకర్,నోడల్ అధికారి సుధాకర్, కాంప్లెక్స్ హెచ్ఎం రాజశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

◆ **మండల స్థాయి క్రీడాపోటీలు**

మునిపల్లి(అందోల్): 1వ తేదీ నుంచి 3వ తేదీ వరకు లింగంపల్లి గురుకుల పాఠశాలలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ ఛీం సీంగ్ తెలిపారు. సోమవారం ఈఎంఓ కార్యాలయంలో ఆయా పాఠశాలలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. 1న అండర్ 14, 17 బాలురు, బాలికలు వాలీబాల్, 2న కబడ్డీ బాలురు, బాలికలు, 3వ తేదీన ఖోఖో బాలురు, బాలికలకు నిర్వహిస్తామని తెలిపారు.

◆ **సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడాలి**

రాయికోడ్(అందోల్): గుండెనొప్పి వచ్చిన వ్యక్తిని సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని సంగారెడ్డిలోని హోప్ న్యూరో ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజేశ్ అన్నారు. రాయికోడ్‌లోని మోడల్ పాఠశాల, కేజీబీ విద్యాలయంలో విద్యార్థులకు సీపీఆర్ చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వయస్సుతో సంబంధం లేకుండా హార్ట్ ఎటాక్ బారిన పడుతున్నారని సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.